# భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- కేశంపేటలో ఎన్నికల ప్రచారానికి అపూర్వ ఆదరణ
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



కేశంపేట :ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట, నవంబర్ 02 : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ, తూర్పుగడ్డతండా, దత్తాయపల్లి, ఇప్పలపల్లి, దేవునిగుడితండా, పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం అంజయ్యయాదవ్‌తో పాటు నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంజయ్యయాదవ్‌కు ఆయా గ్రామాల్లో మహిళలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి పాలకులు తెలంగాణ సంపదను దోచుకున్నారని, నేడు తెలంగాణలో మన సంపదను ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మూడోసారి కూడా కేసీఆర్ ప్రభుత్వమే ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, శంకర్, కృష్ణయ్య, మండల కోఆప్షన్ మెంబర్ జమాల్‌ఖాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు రాంబల్‌నాయక్, నారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, పల్లె నర్సింగ్‌రావు, యాదగిరి రావు, శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సింహ, రాంచందర్‌నాయక్, వేణుగోపాలాచారి పాల్గొన్నారు.

**కొత్తూరు :** కారు గుర్తు గెలిస్తేనే మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు పెడుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేని గూడ, ఫాతిమాపూర్‌లలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ తిరుగుతూ ప్రజలకు వివరించారు. రూ. 110 కోట్లతో మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులు పూర్తి కావాలంటే అంజయ్యయాదవ్ తిరిగి ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా గెలువాలని అన్నారు. అదే విధంగా మండలంలోని గూడరులో సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, మల్లాపూర్ తండాల్లో మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాసులు, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోవిందరెడ్డి, బ్యాగరి యాదయ్య, శివకుమార్, లక్ష్మయ్యయాదవ్, గోవిందర్‌రెడ్డి, శంకర్ నర్సింహీ, శివరాజ్, డా. ప్రకాశ్, జోగు కృష్ణ, జంగగళ్ల ప్రవీణ్, జంగగళ్ల శివకుమార్, రవినాయక్, గుండు సురేశ్, జగన్, మల్లేశ్, అశోక్, లింగంగౌడ్, రవినాయక్, లోబ్యానాయక్, సుందర్‌నాయక్, సరసింహారెడ్డి, కృష్ణయాదవ్, మోహన్‌నాయక్, ప్రవీణ్, శ్రీను, సాయికుమార్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌టౌన్ :** షాద్‌నగర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మున్సిపాలిటీలోని 10వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ నాయకుల మోస పూరితమైన మాటలను ఎవరూ నమ్మవద్దని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి శంకర్, చెట్ల నర్సింహ, శేఖర్, రమేశ్, శ్రీను, అశోక్, యాదగిరి, రాఘవేందర్‌రెడ్డి, రాజు, రాఘవేందర్, మహేశ్, శివ, దిలీప్, శరత్, సాయి పాల్గొన్నారు.



నందిగామ :జంగోనిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

**భారీ మోజార్టీతో గెలువాలని ప్రత్యేక పూజలు**

షాద్‌నగర్‌టౌన్ : ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలువాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పట్టణంలోని రైతుకాలనీ కోట మైసమ్మతల్లి దేవాలయంలో పూజలు చేశారు. ప్రజలంతా ఓటు వేసే సమయంలో ఆలోచన చేసుకోవాలని, ఎవరూ మంచి చేశారో ఒకసారి గుర్తు చేసుకుని ఓటు వేయాలన్నారు.

నందిగాయ : నందిగామ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వవరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అంధకారమే**

చేవెళ్ల : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతుందని ఎంపీపీ విజయలక్ష్మి అన్నారు. చేవెళ్లల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికి తిరిగి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ చారి, నాయకులు రాజిరెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

షాబాద్, నవంబర్ 2: చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కానుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఈ నెల 3వ తేది నుంచి 10వ తేది మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థి వెంట నలుగురు మాత్రమే కార్యాలయంలోకి నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. నామినేషన్ కార్యాలయం నుంచి 100 మీటర్ల దూరం వరకు నిషేధాజ్ఞలు ఉంటాయని, కేవలం అభ్యర్థికి సంబంధించిన వారికి మాత్రమే లోపలికి అనుమతిస్తారని, మిగతా వారు 100 మీటర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యాలయ ఆవరణ వెలుపల మీడియా గ్యాలరీ ఏర్పాటు చేస్తామని, ఎప్పటికప్పుడూ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల పూర్తి సమాచారాన్ని మీడియా ద్వారా అందజేస్తామని తెలిపారు. అదే విధంగా ఆన్‌లైన్‌లో కూడా నామినేషన్ల పత్రాలను ఉంచుతామని చెప్పారు. నామినేషన్ ఫీజు రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.5వేలు, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలని చెప్పారు. నామినేషన్ గడువుకు 48గంటల ముందు జాతీయ బ్యాంకుల్లో అభ్యర్థి ఖాతా తెరవాలని సూచించారు. అభ్యర్థి తన కుటుంబసభ్యుల పేరిట లేదా ఎలక్షన్ ఏజెంట్ పేరిట జాయింట్ అకౌంట్ ఉండవచ్చని స్పష్టం చేశారు. నామినేషన్లు వేసేటప్పుడు ర్యాలీలు ప్రదర్శనలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు ఉండాలని చెప్పారు. ఈ నెల 13న స్క్రూట్నీ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మొత్తం 298 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. ఇందులో 57 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వీడియో ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను చిత్రీకరిస్తామని చెప్పారు. ఈ నెల 15వ తేదిన అభ్యర్థులకు గుర్తులు ప్రకటిస్తామని తెలిపారు.

**నియోజకవర్గంలో 2,53,972 మంది ఓటర్లు**

నియోజకవర్గంలోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, నవాబుపేట్ మండలాల్లో మొత్తం 2,53,972 మంది ఓటర్లు ఉన్నారు. అక్టోబర్ 31నాటికి 5787 మంది కొత్త ఓట్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం పురుష ఓటర్లు 1,28,773 మంది ఉండగా, స్త్రీలు 1,25,195 మంది ఉన్నారు. అదే విధంగా 4గురు థర్డ్ ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు.

**6మండలాలు..2,25,470 మంది ఓటర్లు**

**షాద్‌నగర్ :** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పర్వం ప్రారంభమైంది. షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటమాధవరావు తెలిపారు. గురువారం కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నుంచి ఈ నెల 10 మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ప్రతి రోజూ నామినేషన్లకు సంబంధించి మధ్యాహ్నం 3 గంటల తరువాత మీడియాకు సమాచారం అందిస్తామని, నామినేషన్ల పత్రాలను ఆన్‌లైన్‌లో ఉంచనున్నట్లు చెప్పారు. నామినేషన్ గడువునకు 48 గంటల ముందు జాతీయ బ్యాంకులో అభ్యర్థి ఖాతా తెరువాలని, తన కుటుంబ సభ్యుల పేరిటకానీ, ఎలక్షన్ ఏజెంట్ పేరిట జాయింట్ అకౌంట్ ఉండొచ్చన్నారు. ఈ నెల 10మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 13న స్క్రూటినీ, 15న గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం 6మండలాలకు గాను మొత్తం 2,25, 470మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గతంలో కంటే ఈ ఎన్నికలకు 14వేల ఓటర్లు పెరిగారని చెప్పారు. ఇప్పటి వరకు పోలీసులు రూ.1.70 కోట్ల నగదు పట్టుకున్నామన్నారు. 2.6 కిలోల బంగారం, వెండి అభరణాలు 400 గ్రాములు సీజ్ చేశారని వివరించారు.

## ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



చేవెళ్లలో కవాత్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు

చేవెళ్లటౌన్, నవంబర్ 2: విపత్కర పరిస్థితులు, శాంతిభద్రతల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు సేవలనందిస్తుందని చేవెళ్ల సీఐ లక్ష్మిరెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్ల పట్టణంలోని ప్రధాన రోడ్ల పై ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు.

## మంత్రిని కలిసిన నేతలు



చేవెళ్లటౌన్, నవంబర్ 2: మంత్రి సబితారెడ్డిని తన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజు కలిశారు. ఆయనతో పాటు కృష్ణ, నాగులు, బాలు, ఇనాయత్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



బుగ్గరాములు(ఫైల్)

రెండు వేరు వేరు ప్రమాదాల్లో గురువారం ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలు శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లో గురువారం జరిగింది.

**షాబాద్, నవంబర్ 2:** రోడ్డుపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన షాబాద్ మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగింది. షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ వివరాల ప్రకారం.. మండలంలోని మాచన్‌పల్లి గ్రామానికి చెందిన బోడ బుగ్గరాములు(45)ద్విచక్ర వాహనంపై షాబాద్ నుంచి మాచన్‌పల్లి గ్రామానికి వెళ్తుండగా షాబాద్ సమీపంలో బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కడికి ఢీకొట్టింది. తీవ్రగాయాలైన బుగ్గరాములు పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లున్నారు. భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**శంకర్‌పల్లి :** రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన కొత్తపల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. అంతప్పగూడ గ్రామానికి చెందిన వడ్డె సురేశ్ (35) తాపీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం పని నిమిత్తం అంతప్పగూడ గ్రామం నుంచి చేవెళ్ల మండలం ఎన్కెపల్లి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీ కొట్టడంతో సురేశ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General public are here by informed that my Clients Intend to purchase the Schedule Property at Kethireddypally Village, Moinabad Mandal,from (1) **SRI KOUDAMPALLY KRISHNA REDDY**, S/o. KOUDAMPALLY MALLA REDDY, H/No. 5-8, Kanchamanguda Village, Moinabad Mandal, (2) **SRI KOUDAMPALLY SANGA REDDY**, S/o. KOUDAMPALLY YALLA REDDY, H.No. 4-98, Kanchamanguda Village, Moinabad Mandal, (3) **SRI KOUDAMPALLY RAJENDER REDDY,** S/o. KOUDAMPALLY NARASIMHA REDDY, H.No.4-97, Kanchaman guda Village, Moinabad Mandal, (4) **SRI KOUDAMPALLY VIKRAM REDDY**, S/o. KOUDAMPALLY NARASIMHA REDDY, R/o. H.No. 4-97, Kanchamanguda Village, Moina bad Mandal, and also from the Agreement of Sale holders: (1) **SRI ANTHIREDDY GARI MURALIDHAR REDDY**, S/o.ANTIREDDYGARI KRISHNA REDDY, H.No. 54, Eshwar Villas, Nizampet, Near Bachpan School, Nizampet, (2) **SRI JUKANTI SRINIVAS REDDY** S/o. JUKANTI CHANDRA REDDY, H.No. 1-2/5, Kanakamamidi Village, Moinabad Mandal, R.R District and also entered into an Agreement of Sale.
The General Public is hereby informed that if they have any right or claim or interest in the Schedule Property and have objection for the above sale being completed, shall contact the undersigned with all relevant documents within 7 days from the date of this Publication, failing which, my client shall complete the sale transaction deeming no objection and any objection raised thereafter will not be entertained.

**SCHEDULE PROPERTY**

All that Agriculture Land adm. Ac. 0.08 gts and 99 Sq. yards (1067 Sq. Yards) out of Ac. 0.27.49 gtsin Sy. No. 133/4, Sy. No. 133/2/1/1 of Kethireddypally Village, Moinabad Mandal, R.R District &bounded as: **NORTH:**Neighbors Land consisting of 133'.13", **SOUTH:** Plot No. 2 belongs to Vendors of 134'.2", **EAST:** Neighbors Land of 75", **WEST:** Main Road of 67'.6"

**Sd/- SUBRAHMANYAM KURELLA**
Advocate
105, L.B.K.Nivas, Barkatpura,
Hyderabad-27. 98480 28116,
subbukurella@hotmail.com